ప్రభాత కిరణమ్
తెలుగు దినపత్రిక
సత్యానికి వారధి

5 DOTS NETWORK

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 065 | బుధవారం | 01-04-2026 | పేజీలు : 08 | వెల: రూ.4/- | www.naadesham.com


## అమరావతి ఇక ఆంధ్రుల
# శాశ్వత రాజధాని

### వైసీపీ విధ్వంసంపై టీడీపీ నేతల ఆగ్రహం



రాష్ట్ర విభజన మిగిల్చిన గాయం కంటే, గత ఐదేళ్లలో వైసీపీ వల్లే ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. కర్నూలులో నిర్వహించిన బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్‌పై ఉండేదని, అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెడుతున్నారని వివరించారు. సంపద సృష్టిస్తూ, ఆ సంపదను ప్రజలకు పంచడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. (5లో..)

# రాజధానిపై అప్రమత్తంగా ఉండండి



- వైసీపీ విమర్శలను తిప్పికొట్టండి
- పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో రాజధాని అమరావతిపై కీలక దిశానిర్దేశం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం 'మూడు రాజధానుల' పేరుతో రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని, ఆ విధ్వంసాన్ని ప్రజల్లో ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల త్యాగాలతో నిర్మితమవుతున్న అమరావతికి ప్రస్తుతం కేంద్రం చట్టబద్ధత కల్పిస్తోందని, దీనిని పార్టీ సాధించిన విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలు, ఎంపీలను చంద్రబాబు ఆదేశించారు. రాజధాని నిర్మాణంతో పాటు సంక్షేమ పథకాల అమలు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ, చేనేతలకు ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ విజయాలను వివరించాలని కోరారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే నేర చరిత్ర కలిగిన వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

వివరాలు 5లో..

## అమరావతికి పార్లమెంటు కవచం



- నేడు లోక్‌సభ ముందుకు కీలక బిల్లు
- ఏపీ పునర్విభజన చట్టానికి సవరణ
- రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా

**న్యూఢిల్లీ/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఏపీ పునర్విభజన చట్టం–2014కు సవరణలు చేస్తూ రూపొందించిన "ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు, 2026"ను ఏప్రిల్ 1న కేంద్ర హోంశాఖ లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ఈ బిల్లును లోక్‌సభ బిజినెస్ జాబితాలో చేర్చారు.

## నెల్లూరు, కడప జిల్లాల్లో సీఎం పర్యటన

వింజమూరులో పింఛన్ల పంపిణీ | ఒంటిమిట్టలో పట్టువస్త్రాల సమర్పణ

## రాజధాని తీర్మానం
# ఒక పొలిటికల్ డ్రామా

- ప్రజల దృష్టి మళ్లించేందుకే తీర్మానాలు
- అసమర్థతను కప్పిపుచ్చుకోడానేనన్న వైసీపీ



రాజధాని అమరావతిని 2028 నాటికి పూర్తి చేస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం, మళ్లీ అసెంబ్లీలో తీర్మానాలు ప్రవేశపెట్టడం కేవలం ప్రజల దృష్టి మళ్లించే డ్రామా అని వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి విమర్శించారు. గుంటూరులో జరిగిన పార్టీ కీలక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనులు చేయకుండా కేవలం తీర్మానాల ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. రాజధాని పేరుతో భారీ ఖర్చులు చూపిస్తూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. (మిగతా 5లో..)



## అమరావతి తీర్మానం కేవలం కంటితుడుపు చర్యే

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ధ్వజం

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పూర్తిగా నిరర్థకమని బొత్స సత్యనారాయణ విమర్శించారు. గతంలోనే ఇదే అమరావతిపై అనేక నిర్ణయాలు జరిగాయని, ఇప్పుడు మళ్లీ కొత్తగా తీర్మానాలు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర రాజధాని అనేది కేవలం ప్రభుత్వాల ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండకూడదని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం ప్రచారం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. (మిగతి 5 లో..)




7లో..

## ఎమ్మిగనూరులో
# చేనేత గర్జన

- మాజీ ఎంపీ బుట్ట రేణుక ఆధ్వర్యంలో నిరసన
- ఆప్కోలో విలీనాన్ని అడ్డుకుంటామన్న చేనేతలు
- లాభాల్లో ఉన్న సంస్థను అప్పుల్లోకి నెడతారా?

## ప్రపంచ స్థాయి
### క్వాంటం హబ్‌గా అమరావతి

5లో..

- రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు
- 2030 నాటికి టాప్-5 గ్లోబల్ హబ్స్‌లో చోటు?

## పంచాయతీరాజ్ శాఖకు
# జాతీయ పురస్కారాల పంట



- పవన్ కల్యాణ్ దార్శనికతకు దక్కిన గౌరవం
- అట్టడుగు నుంచి అగ్రస్థానానికి ఏపీ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ పురస్కారాలలో ఏపీ ఏకంగా ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గతంలో 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' విభాగంలో అట్టడుగునున్న ఆంధ్రప్రదేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే దేశంలోనే మొదటి స్థానానికి చేరుకోవడం విశేషం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక స్వపరిపాలన బలోపేతంలో చూపిన అసాధారణ ప్రతిభకు గానూ కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. (మిగతా 6లో..)



6లో..

## చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో
# బాణసంచా పేలుడు

ఎస్ఐ సహా ముగ్గురు పోలీసులకు తీవ్ర గాయాలు

# రెవిన్యూ విషయాల్లో జోక్యం వద్దు

- ఎమ్మెల్యేలకు తేల్చి చెప్పిన నారా లోకేశ్
- వలసనేతలతో జాగ్రత్త
- ఎప్పుడైనా స్థానిక ఎన్నికలు



వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చే వలసదారుల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ పార్టీ నేతలకు స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు వచ్చే అవకాశవాదులు పార్టీలో ఎంతకాలం ఉంటారో గ్యారంటీ లేదని, అందుకే వారిని చేర్చుకునే ముందు స్థానిక నేతలతో చర్చించి ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. (మిగతా 6లో..)



6లో..

## నారా లోకేశ్ 86వ రోజు 'ప్రజాదర్బార్'

- బాధితులకు మంత్రి భరోసా
- వినతులు స్వీకరించి అభయం
- సైకిల్ యాత్రికుడు మంజునాథ్‌కు అభినందనలు